## WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

**కావలసిన జిల్లాలు**

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

**విలేకరులు కావలెను** (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

**ఎం.వి.ఎస్.జి. తిలక్,** ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com

సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365



# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
## ఉత్తరాంధ్ర జిల్లాలు


శుక్రవారం | 27 | మార్చి | 2026 | పేజీలు : 12




## అంగరంగ వైభవంగా
# మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామ నవమి శుభాకాంక్షలు

మూన్ లైట్ బేకర్స్ స్వీట్స్







సుధా హోటల్ ఎదురు,
మెయిన్ రోడ్, ఓల్డ్ గాజువాక,
విశాఖపట్నం - 530 026.



శెశెట్టి సురేష్ బాబు
ప్రొప్రైటర్



శ్రీరామ నవమి శుభాకాంక్షలు



పంచాయతీ ప్రజలకు, మండల స్థాయి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామ నవమి శుభాకాంక్షలు



గారా కృష్ణప్రసాద్
సర్పంచ్
శ్రీరాంపురం పంచాయతీ,
పాయకరావుపేట నియోజకవర్గం,
అనకాపల్లి జిల్లా




## మంగళగిరి లో పల్లా ప్రజా దర్బార్





## సంక్షేమం..అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్ణయాల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

## వైద్యులు, సౌకర్యాలు ఫుల్..!
# వైద్య సేవలు నిల్..?




మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీరామ నవమి శుభాకాంక్షలు







మోదమాంబ కిరాణా షాపు
తూటంగి గ్రామం, డుంబ్రిగుడ మండలం,
అల్లూరి సీతారామరాజు జిల్లా. సెల్ : 9494125028

# వైద్య సేవలు నిల్..?

ఒకటి తరువాయి

**- సెలవు పై వెళ్లిన సూపరిండెండెంట్.**
**- వైద్యులు ఆడిందే ఆట పాడిందే పాట.!??**
**- రోగులకు అందని వైద్యం**
**- ఏ చిన్న సమస్యకైనా అనకాపల్లి తరలింపు**
**- అభివృద్ధి కమిటీ చైర్మన్‌ను సైతం పట్టించుకోని వైద్యులు.!??**




**అనకాపల్లి / చోడవరం , మార్చి 26 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో పేద మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం పుణ్యమా అని రోగులకు వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదు అనేది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో వైద్య సేవలో పూర్తిస్థాయిలో అందకపోవడానికి పర్యవేక్షణ లోపం కోట్టొచ్చినట్లు కనిపిస్తుంది. దీంతో సిబ్బంది ఆడిందే ఆటగా పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారే తప్ప మానవతా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించడం లేదనేది



ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అనకాపల్లి జిల్లాలోని చోడవరం పరిసర ప్రాంతాల్లో గల ప్రభుత్వ వైద్య కేంద్రాల పరిస్థితి మరి దారుణంగా ఉంది. చోడవరం మండల కేంద్రంలో గల ప్రభుత్వ వైద్య కేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్యులు ఉన్నారు. ఇక్కడ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న దినేష్ కుమార్ సుమారు రెండు నెలల క్రితం సెలవు పెట్టి వెళ్ళిపోయారు. ఆ స్థానంలో మరొకరిని ఇన్చార్జిగా వేయడమో, లేక మరొకరికి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడమో అన్న విషయమై సంబంధిత జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకపోవడంతో ఈ వైద్య కేంద్రం పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది అనక తప్పదు. ఈ వైద్య కేంద్రంలో మొత్తం పదిమంది వైద్యులకు గాను సూపర్డెంట్ సెలవుపై వెళ్లడంతో మిగిలిన 9 మంది వైద్యులు ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంది. గురువారం ఉదయం 10:30 నిమిషాలకు మనం ప్రతినిధి వైద్య కేంద్రానికి వెళ్ళగా వైద్యుల సీట్లు అన్ని ఖాళీగా దర్శనమిచ్చాయి. రోగులు ఫుల్లుగా కనిపించారు. వైద్య పరీక్షలు చేస్తున్నట్లు ఎక్కడ దర్శనం ఇవ్వలేదు. అయితే ఈ వైద్య కేంద్రంలో మహిళా వైద్యులే అధికంగా ఉండడంతో వారంతా తమకు నచ్చిన చోట కూర్చుని కాలక్షేపం చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.



కొంతమంది వైద్యులు అయితే సెల్ఫోన్లతో కాలక్షేపం చేస్తున్నారని వైద్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది చెప్పడం గమనార్హం. మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించి రోగులను రోగాల నుండి కాపాడాల్సిన బాధ్యత గల వైద్యులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ అనకాపల్లి ఎన్టీఆర్ కు తరచూ రిఫర్ చేస్తున్నారని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వైద్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ వైద్యాధికారుల నిర్లక్ష్యంతో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ఆరోపణలు లేకపోలేదు. ఈ విషయాలపై పలువురు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పలుమార్లు ఆసుపత్రికి వచ్చినప్పటికీ ఆయనను వైద్య అధికారులు పట్టించుకోవడమే లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు కొంతమందికి సంబంధించిన ఆసుపత్రులు ఉన్నాయని అక్కడ వైద్య సేవలు అందిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా వైద్యశాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ వైద్య కేంద్రం పరిస్థితి మార్చి పేదలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## సంక్షేమం..అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 26 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో తీసుకున్న నిర్ణయాల అమలుపై జిల్లా స్థాయి అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పలు కీలక సూచనలు చేశారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. వడగాలుల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి ప్రజల్లో అవగాహన పెంచాలని, హీట్‌వేవ్ పరిస్థితులకు ముందస్తు సిద్ధత అవసరమని పేర్కొన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు మనుషులు, పశువులకు తాగునీటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేసిన కలెక్టర్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు నిధులు అందకపోతే వెంటనే పరిశీలించి పరిష్కరించాలన్నారు. సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ పెంచి గ్యాస్ సిలిండర్ డెలివరీలు నిర్ణీత సమయంలో జరిగేలా చూడాలన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని పక్కాగా అమలు చేయాలని, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. డిజిటల్ హెల్త్ మాడ్యూల్ అమలుతో పాటు వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అవసరమైన మరమ్మతులను వేసవి సెలవుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

## చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిపి

**సింహాచలం , మార్చి 26 ( మనం న్యూస్ ) :** ఏప్రిల్ 20న జరగబోవు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవ ఏర్పాట్లను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం ఎం హరేంద్ర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి,ఆలయ ఉన్నతాధికారులతో కలసి గురువారం పరిశీలించారు. ఉచిత దర్శన క్యూ లైన్లను, ఇతర దర్శన క్యూ లైన్లను ఏర్పాటు చేసిన విధానం అధికారులతో కలిసి పూర్తిగా పరిశీలించారు, ట్రాఫిక్ రద్దీలను నివారిస్తూ, ప్రోటోకాల్ వాహనాల రాకపోకలతో పాటుగా సామాన్య భక్తులు సైతం యెటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ ,లా అండ్ ఆర్డర్ విభాగాలు ఇతర శాఖలతో పూర్తి సమన్వయంతో విధులు నిర్వర్తించాలని తెలియజేశారు.





భక్తులకు దర్శన సమయాలు, ఉచిత కొనుగోలు చేసిన టిక్కెట్ల దర్శనం, బస్సు సౌకర్యాలు, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్ల ను ఏర్పాటు చేసిన విధానం, ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన స్టాప్ బోర్డులను పరిశీలించిన సీపీ తగు సూచనలు చేశారు, లైటింగ్ ఏర్పాట్లు పూర్తిగా ఉండాలని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు , పార్కింగ్ ప్రాంతాలను ఇతర ముఖ్య ప్రాంతాలను క్షుణ్ణంగా తెలిపే విధముగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ బందోబస్తు పర్యవేక్షణా కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, నగర పోలీసు ఉన్నతాధికారులు, ట్రాఫిక్ అధికారులు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు











**- భారీగా తరలివచ్చిన అభిమానులు**

**- విజయవాడ క్యాంప్ కార్యాలయంలో పండుగ వాతావరణం**

ఒకటి తరువాయి

**విజయవాడ , మార్చి 26 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరగగా, వివిధ వర్గాల ప్రజలు భారీగా హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయ ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించేలా అలంకరించబడింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సన్నిహితులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 50 కేజీల భారీ కేక్‌ను ఆయన చేతుల మీదుగా కట్ చేయించి, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు హర్షధ్వానాలతో తమ ప్రేమాభిమానాలను వ్యక్తపరిచారు. ఈ వేడుకలు మంత్రి ప్రజాదరణను, నాయకత్వంపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం , మార్చి 26 ( మనం న్యూస్ ) :** రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మధురవాడ జోన్ 6, 8 వార్డుల పరిధిలోని పోతిన మల్లయ్య పాలెం, వికలాంగుల కాలనీ లో రోడ్ల అభివృద్ధికై ప్రతిపాదించిన ప్రాంతాలను జోనల్ కమీషనర్ ఇప్పి నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 6వ వార్డు పీఎం పాలెం నుండి సాయిబాబా గుడి వరకు 20 అడుగుల ఉన్న రోడ్డు 60 అడుగుల రోడ్డు గా విస్తరించేందుకు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, ఆ రోడ్డుకు ఇరువైపు ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించి రోడ్డు విస్తరణకు అవసరమగు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం వార్డు నెంబర్ 8 వికలాంగుల కాలనీలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రతిపాదించగా రిటైనింగ్ వాలు కు బదులుగా 250 మీటర్ల లో 15 అడుగుల రోడ్డుతో పాటు కాలువలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ,అలాగే స్థానికులు కాలనీలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని , పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు లేకుండా కాలువలు, వీధులు, రోడ్లు నిత్యం పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, ఉపకార్య నిర్వహక ఇంజనీరులు మణికుమార్, సురేష్, సహాయక వైద్యాధికారి రవి పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే వైద్య సేవలు

**మీ ఇంటికి మీ డాక్టర్' అంబులెన్స్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు , మార్చి 26 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా గ్రామీణ మారుమూల ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో "మీ ఇంటికి మీ డాక్టర్" ప్రాజెక్టులో భాగంగా నూతనంగా మంజూరైన అంబులెన్స్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల మారుమూల ప్రాంతాలకు అత్యవసర సమయాల్లో ఆసు పత్రికి రాలేని రోగుల కోసం, ఈ ప్రాజెక్టు ద్వారా వైద్యులే నేరు గా ప్రజల ఇళ్ళ వద్దకు వెళ్లి చికిత్స అందిస్తారు. ఈ అంబులెన్స్ లో అధునాతన వసతులు, అంబులెన్స్‌లో ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు, పరికరాలు డాక్టర్, నర్సెస్, ఏ నేమ్స్, అనుభవజ్ఞులైన సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ ప్రాజెక్టు పనితీరును నిరంతరం జిల్లా వైద్యాధికారి పర్యవేక్షిస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య రంగంలో తీసుకువస్తున్న వినూత్నమైన మార్పులు మాతృ మరణాల రేటును తగ్గించడమే కాకుండా, పేద ప్రజలకు ఆర్థిక భారం లేకుండా వైద్యం అందేలా చేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యముతో ప్రభుత్వం





కృషి చేస్తుందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ డాక్టర్ వినూత్న ప్రాజెక్ట్‌లో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్ ను సుమారు: 1.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్ ను మారుమూల గిరిజన ప్రాంతాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అంబులెన్స్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేశామన్నారు. ఈ అంబులెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రొజెక్టర్ అధికారి, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీమతి తిరుమని శ్రీ పూజ, ట్రైనీ కలెక్టర్ కెసాహిత్, జిల్లా వైద్య శాఖ అధికారి కృష్ణమూర్తి నాయక్, రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ టీ నర్సింగ రావు, డిఆర్ఓ అంబేద్కర్, ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ రాష్ట్ర మెంబర్ బి నాగరాజు, వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, సెక్రటరీ జి గౌరీ శంకర్రావు కోశాధికారి పి సూర్యారావు, రెడ్ క్రాస్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, టీ ప్రసాద నాయుడు, రవి సుబ్రహ్మణ్యం జయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, స్టాఫ్ నర్స్ ఫార్మసిస్టులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులకు సాయిబాబా ట్రస్ట్ పైపులు ట్యాంకు సహాయం



**రోల్లుగంట, మార్చి 26 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండ శిఖర కొందు నీళ్ల బంద గిరిజన గ్రామం .లో 6 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు. మంచినీళ్ల కోసం. రెండు కిలోమీటర్ల దూరం. కొండ దిగువ ఉ టకి వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మా గ్రామానికి మంచినీళ్లు ఇవ్వండి. మాకు అనారోగ్యం వస్తే నాలుగు కిలోమీటర్ల దూరం కట్టుకొని వెళ్లే పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మాకు మంచినీళ్లు కావాలని అనేకసార్లు గిరిజన సంఘం సహకారంతో ఆందోళన నిర్వహించాము. మండల స్థాయి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు. ఈ గ్రామం రెవిన్యూ రికార్డులో పేరు లేనందువల్ల. గ్రామానికి నీళ్లు ఇవ్వడం కుదరదు అని చెప్పారు. ఈ విషయం స్థానిక పత్రికలు మరియు జాతీయ మీడియాలో కథనాలు రావడంతో. సత్య సాయి ట్రస్ట్ వారు మరియు గిరిజన సంఘం . గ్రామాన్ని స్వయాన పరిశీలన చేసి గ్రాఫ్టీ స్కీం కోసం ఊట ఎక్కడ డో రుగుతుంది తెలుసుకునా సాయిబాబా ట్రస్ట్ వారు.1000 మీటరు పైపు ఇచ్చారు. 2000 లీటర్ల ట్యాంకు ఇచ్చారు. అలాగే మిగతా డబ్బులు గ్రామస్తులు చందాలు వేసుకొని పైపులు భూములో కప్పడానికి నెల రోజులు పాటు గ్రామస్తులు అందరూ శ్రమదానంతో నిర్మాణం చేశాము సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా మా ఆదివాసా గిరిజన బతుకులు మారలేదు గతంలో మా గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఎవరో కూడా పట్టించుకోలేదు రోడ్డు సౌకర్యం లేక సీతమ్మ 70 రేషన్ బియ్యానికి నడవలేక రేషన్ కార్డు డెడ్ అయిపోయిందని తెలిపారు ప్రభుత్వం ఇప్పటికైనా రోడ్డు సహకారం కల్పించాలని కోరారు

# రైల్వే ఉద్యోగుల పేరిట మోసగించిన ముగ్గురు నిందితులకు ఒక సంవత్సరం ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 4,500 జరిమానా

**శ్రీకాకుళం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** .రైల్వే ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన నిందితులకు జైలు శిక్ష విధిస్తూ పలాస జూనియర్ సివిల్ జడ్జి యు. మాదిరి గారు గురువారం తీర్పు వెల్లడించారు అని కేసు విషయాన్ని కాశీబుగ్గ సీఐ వై. రామకృష్ణ తెలిపారు. విశాఖపట్నం గోపాలపట్నానికి చెందిన వాంద్రాశి సన్యాసిరావు, ఎన్ఏడి కొత్త రోడ్డు ప్రాంతానికి చెందిన రావాడ నాగేశ్వరరావు, పాత గాజువాకకు చెందిన కలు పూరి ఆది నారాయణ, పెదగంట్యాడకు చెందిన ముంజేటి శ్రీను లకు ఒక సంవత్సరం ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ. 4,500 జరిమానా విధించారు.

**ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి:** 2014 సంవత్సరం జూన్ నెల 6వ తేదీన పలాస టౌన్ పరిధిలోని ఉదయపురం గ్రామానికి చెందిన రాజాన కూర్మారావు (నన్నాఫ్ అప్పలస్వామి) కు రైల్వే డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి నకిలీ పత్రాలను నిజమైనవిగా చూపించి సుమారు రూ. 6 లక్షలు మోసం చేశారు. అదేవిధంగా పలాస పరిసర ప్రాంతాలకు చెందిన మరో 11 మంది వద్ద కూడా ఒక్కొక్కరి నుండి రూ. 6 లక్షలు వసూలు చేసి మోసం చేసినట్లు ఫిర్యాదు నమోదైంది. ఫిర్యాదు మేరకు అప్పటి కాశీబుగ్గ సీఐ వై. రామకృష్ణ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రమేష్ గారు వాదనలు వినిపించారు. విచారణలో నిందితులపై నేరం రుజువుకావడంతో కోర్టు తుది తీర్పు వెలువరించింది.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ యొక్క రూ.200 కోట్ల సీఎస్ఆర్ కార్యక్రమం విడుదల




**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** ప్రపంచంలో ఐదవ అతిపెద్ద రిటైల్ ఆభరణాల గ్రూప్, బాధ్యతాయుతమైన ఆభరణాల బ్రాండ్ అయిన మలబార్ గోల్డ్ డైమండ్స్, న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలోహౌకేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ సమక్షంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను తమ రూ. 200 కోట్ల విలువైన సీఎస్ఆర్ కార్యక్రమాలను ఈరోజు వెల్లడించింది. ఈ సీఎస్ఆర్ కార్యక్రమంలో, భారతదేశవ్యాప్తంగా 33,000 మంది విద్యార్థినిలకు విద్యా స్కాలర్‌షిప్‌ల పంపిణీని కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి. అహ్మద్, మేనేజింగ్ డైరెక్టర్ ఇండియా ఆపరేషన్స్ ఓ.ఆషర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు నిషాద్ఎ.కె. మరియు అబ్దుల్లా ఇబ్రహీం, కేరళ హౌస్ రెసిడెంట్ కమిషనర్ పునీత్ కుమార్, ఐఏఎస్, ప్రథమ్ సీఈఓ రుక్మిణి బానర్జీ, మరియు థానల్ ఛైర్మన్ డాక్టర్ ఇద్రిస్ తదితరులు హాజరయ్యారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూహౌ'బేటీబచావో, బేటీపఢావో' వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశపు ఆడబిడ్డలకు సాధికారత కల్పించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా, మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన కార్యక్రమాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయనే మాట్లాడుతూ సీఎస్ఆర్ కోసం రూ.200కోట్లు కేటాయించాలన్న మలబార్ గోల్డ్ డైమండ్స్ నిర్ణయం దేశ ప్రగతిని మరింత బలోపేతం చేస్తుందన్నారు. భారతదేశ వృద్ధి ప్రజల, ముఖ్యంగా మహిళలు మరియు బాలికల సాధికారతలో మిళితమై ఉందని ఆయన నొక్కిచెప్పారు; విద్య ద్వారా అర్థవంతమైన మార్పును తీసుకురావడంలో మలబార్ సంస్థ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. విద్యార్థులు, యువత పెద్ద కలలు కనాలని, పరిమితులను అధిగమించి ఉన్నత ఆశయాలను ఏర్పరుచుకోవాలని, భారతదేశం అందిస్తున్న అపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన ప్రోత్సహించారు. దేశ వృద్ధి గాథకు చురుకుగా తోడ్పాటునందించాలని ఆయన కోరారు.

# సీలేరు పోలీస్ స్టేషన్‌పై ఓఎస్డి ఆకస్మిక తనిఖీ

## - భద్రతా ప్రమాణాల పై స్పష్టమైన ఆదేశాలు



**గూడెంకొత్తవీధి , మార్చి 26 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర--ఒడిశా సరిహద్దులో ఉన్న సీలేరు పోలీస్ స్టేషన్‌ను రంప చోడవరం ఓఎస్డి పంకజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీలేరు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. తరువాత విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో సమావేశమై, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడడం పోలీసుల ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలనీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. సీలేరు ఎస్సై యాసీన్ మాట్లాడుతూ, ప్రాంతంలో వాహనాలపై నిరంతరం తనిఖీలు చేపట్టాలని, సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు అందినట్లు తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన పెంచి, వాటి నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువతలో మత్తు పదార్థాల వినియోగంపై చైతన్యం కలిగించి, వారు అలాంటి అలవాట్లకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ తనిఖీతో సీలేరు ప్రాంతంలో భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందుతాయన్నారు.

# బళ్ళారి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్, విఎంఆర్డిఏ ఛైర్మన్ భేటీ

**విశాఖపట్నం , మార్చి 26 ( మనం న్యూస్ ) :** కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బి యు డి ఎ) ఛైర్మన్ ఆంజనేయులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల బృందం గురువారం విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్, ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులు గురించి వివరించారు. అదేవిధంగా విఎంఆర్డిఏ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ఇస్తున్న ప్రాధాన్యత, నిధులు కేటాయించడం, పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి, పర్యాటకులను ఆకర్షించడానికి తీసుకున్న చర్యలు, సాహస క్రీడలు ఏర్పాటు వంటి అంశాల గురించి వివరించారు. నగర పరిధిలో పార్కు లు, మ్యూజియంల నిర్వహణ, పచ్చదనం పెంపొందించటం తదితర అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో బళ్ళారి మేయర్ మరియు బియుడిఎ సభ్యులు గెడ్డప్ప, రంజిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి యు డి ఎ ఛైర్మన్ ఆంజనేయులు ని విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్



భరత్, ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్,కార్యదర్శి మురళీకృష్ణ, ముఖ్య ప్రణాళికాధికారిణి శిల్పా, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్ ప్లానింగ్ ఆఫీసర్లు మౌనిక, కిషోర్ పాల్గొన్నారు.

## ఖైదీల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి : పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి



**పార్వతీపురం,, మార్చి 26 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం మండల న్యాయ సేవా కమిటీ వారితో కలిసి, పార్వతీపురం సబ్ డివిజన్ అధికారి మనీషా రెడ్డి, పట్టణంలోని సబ్ జైలును ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ నిర్వహించారు. జైలులో భద్రతా ఏర్పాట్లు, ఖైదీల నివాస పరిస్థితులు, పారిశుద్ధ్యం, ఆహార పంపిణీ విధానం వంటి అంశాలను ఏఎస్పీ సవివరంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జైలు సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణపై సూచనలు ఇచ్చారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకుని, అవసరమైన చోట మెరుగులు చేర్చాలని ఆదేశించారు. ముఖ్యంగా భద్రతా ప్రమాణాలు ఎప్పటికప్పుడు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జైలులోని రికార్డులు, కేసులకు సంబంధించిన పత్రాలు, రిజిస్టర్లను ఆమె పరిశీలించారు. జైలు సిబ్బంది తమ విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని, ప్రతి ఖైదీకి చట్టానికి లోబడే సదుపాయాలు కల్పించాలని ఆమె స్పష్టం చేశారు. ఖైదీలతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు పరిసరాలు, లాక్ అప్ రూమ్లు పరిశీలించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, ప్రతిరోజు శారీరక శ్రమకు లభిస్తున్న సదుపాయాలు మరియు వైద్య సేవలు వంటి అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదర్ రావు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ఏ .కృష్ణ ప్రసాద్, ఏ జె ఎఫ్ సి ఎం మ్యాజిస్ట్రేట్ జె. సౌమ్య జోసెఫ్, సబ్ జైల్ సూపరింటెంట్ శ్రీరాములు పాల్గొన్నారు.

## దారకొండ సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**- ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు :సర్పంచ్ నడిగట్ల రాజు**




**గూడెంకొత్తవీధి, మార్చి 26 ( మనం న్యూస్ )** : మండలంలో దారకొండ గ్రామ సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని గురువారం నుండి ప్రారంభించినట్లు స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు ఆధార్ సంబంధిత సేవలు సులభంగా అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఇప్పటి వరకు ఆధార్ సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండగా, ఇప్పుడు గ్రామ సచివాలయంలోనే అన్ని సేవలు లభించడం వల్ల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని తెలిపారు.ఈ కేంద్రంలో ఆధార్ వివరాల అప్డేట్లు, మొబైల్ నంబర్ లింకింగ్, కొత్తగా చిన్నారుల ఆధార్ నమోదు, చిరునామా మార్పులు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం గ్రామ స్థాయిలోనే ప్రజలకు అన్ని సేవలు అందించే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను బలోపేతం చేస్తోందని సర్పంచ్ వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆధార్ వివరాలను సరిచేసుకుని,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందాలని సర్పంచ్ నడిగొట్ల రాజు కోరారు.

## అచ్చం నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్లా



**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడిపరిశ్రమలాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి, టెక్కలి శాసనసభ సభ్యులు. కింజారపు అచ్చం నాయుడు. పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు! ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఆరు సార్లు శాసనసభ్యునిగా విశిష్ట సేవలు అందించి, మాజీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా పార్టీ బలోపేతానికి కృషి చేసి, ప్రస్తుతం వ్యవసాయ మత్స్య శాఖ మంత్రిగా ప్రజాసేవలో కొనసాగుతున్న మీ నాయకత్వం అందరికీ ప్రేరణగా నిలుస్తోందని. ప్రజల పట్ల మీ అంకితభావం మరింత విస్తరించి, ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నానని. ఈ శుభదినం మీకు ఆనందాన్ని, ఉత్తమ ఆరోగ్యాన్ని, దీర్ఘాయువును మరియు మరింత విజయాలను తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ పల్లా తెలిపారు.



## ఘనంగా పూర్వపు ధర్మకర్త ఆనంద గజపతి రాజు వర్ధంతి





**సింహాచలం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం పూర్వపు అనువంశిక ధర్మకర్త, విద్యా ప్రదాత ఆనంద గజపతి రాజు 11వ వర్ధంతి కార్యక్రమం గురువారం నాడు సింహాచలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులర్పించిన అనంతరం ఈఓ మాట్లాడుతూ ఆనంద గజపతి రాజు సేవలను స్మరించుకున్నారు:రాచరిక వ్యవస్థలో జన్మించినప్పటికీ, సామాన్యుల సంక్షేమం కోసం సామ్యవాద భావజాలంతో పని చేసిన గొప్ప వ్యక్తి ఆనంద గజపతి రాజు.ఉత్తరాంధ్రలో విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అజరామరమని, ఎందరో పేద విద్యార్థులకు ఆయన విద్యా ప్రదాతగా నిలిచారని కొనియాడారు.

సింహాచలం దేవస్థాన పూర్వపు ధర్మకర్తగా ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు ఆయన అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు, రమణమూర్తి.ఏఈ గోవర్ధన్ పర్యవేక్షణ అధికారులు కంచి మూర్తి, సునీల్ కుమార్, రాజ్యలక్ష్మి, సత్యవాణి, జీవీఎస్కే ప్రసాద్, జోగారావు.ఆలయ సిబ్బంది ఈ నివాళి కార్యక్రమంలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించేందుకు పోటీలు

**- విజేతలకు బహుమతులు అందించిన సిఐ వెంకట్రావు**



**పార్వతీ పురం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఆదేశాల మేరకు,పార్వతీపురం ఏఎస్పీ మనీషా రెడ్డి, సూచనలతో పార్వతీపురం పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు పోలీసు అధి కారులు సైబర్ క్రైమ్, ఫోక్సో,గుడ్ అండ్ బ్యాడ్ టచ్, బాల కార్మిక చట్టాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఆకతాయిల వేధింపులు/ ర్యాగింగ్ నుండి రక్షణ, సామాజిక మాధ్యమాల వినియోగం వంటి పలు మహిళా సంబంధిత నేరాలపై అవగాహన కార్యక్రమములు నిర్వహిస్తూ, అవగాహన కల్పించే విషయాలపై వ్యాసరచన, వక్తృత్వ, పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమఅభిప్రాయాలను వ్యాస, మాటల, చిత్రాల రూపంలో వ్యక్తపరిచారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలలో మెరుగైన ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచిన వారికి బహుమతులు పట్టణ సిఐ బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, తమలోని ప్రతిభను వెలికితీసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలనే ముఖ్య ఉద్దేశ్యం ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్ధి దశలో ఏది మంచి,ఏది చెడు వంటి అంశాలు గ్రహించే వయస్సు అని, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచిస్తేనే భవిష్యత్తులో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలరు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం మన అందరి బాధ్యత" అని సిఐ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై గోవింద్,సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ):** విశాఖపట్నం జిల్లా పిఠాపురం కాలనీలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు మార్చి 25 నుండి మార్చి 30, 2026 వరకు నిర్వహించనున్నారు.మార్చి 27న ఉదయం 10:00 గంటలకు శ్రీ సీతారామ కళ్యాణం ఈ ఉత్సవాల విశిష్టత.మార్చి 25: విష్వక్సేన ఆరాధన మరియు అంకురార్పణతో సహా ప్రారంభ ఆచారాలు,మార్చి 26: ధ్వజారోహణం మరియు తిరువీధి ఉత్సవం,మార్చి 27: శ్రీరామనవమి మరియు కళ్యాణోత్సవం,మార్చి 28: సుదర్శన నరసింహ యాగం,మార్చి 29: శ్రీ లక్ష్మీ హోమం మరియు కుంకుమార్చన, మార్చి 30: మహా పూర్ణాహుతి మరియు ముగింపు వేడుకలు ఘనం గా నిర్వహించనున్నారు. రామాయణం మరియు సుందర కాండ యొక్క రోజువారీ పారాయణాలు పండుగ అంతటా జరుగుతాయి .ఈ ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ భక్తులను ఆహ్వానిస్తుంది.పూర్తి వివరాలకు 99494 94612,9347683131 నంబర్లను సంప్రదించాలని ఆలయ కమిటీ కోరింది.

# సర్వే పనులు ప్రారంబించకపోతే 2న కలెక్టరేట్ వద్ద ఆందోళన

**మాడుగుల, మార్చి 26 ( మనం న్యూస్ ):** ఎప్రిల్ 1 నాటికి సర్వే పనులు ప్రారంబించక పోతే 2 న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తామని అడ్డ కొండ చుట్టు ఉన్న గిరిజనులు పేదలు స్పష్టం చేశారు. సాగులో ఉన్న బంజరు భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట వంద లాది మంది గిరిజన లబ్ది దారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు విరిగి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి వ్యవసాయ కార్మికసంఘం గిరిజన సంఘాల నాయకులు కె భావాని బి టి దొర పాల్గోని మద్దతు వలికారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉరలోవ కొండ నాగుళ్ళకొండ. కోప్పు కొండమ్మ అడ్డుకొండ ల చుట్టూ గతంలో పట్టాలు ఇచ్చిన వారి అందరికీ వెబ్ లెండ్ లో నమోదు చేయాలని అడ్డ కొండ చుట్టు ఉన్న కామకూటం. కోండవీది. లోవక్రిష్ణపురం. ఎల్.కె. గదబురు గ్రామాల గిరిజనులు సాగులో ఉన్న వారి అందరిని



గుర్తించి పట్టాలు ఇవ్వాలని గత సంవత్సరం సెప్టెంబరు నెలలో సిసీఎల్ఎ జిల్లా కలెక్టర్ అదేశాలు ఇవ్వడం జరిందన్నారు దింతో మాడుగుల రెవెన్యూ అధికారులు ఉరలోవ కొండ. నాగుళ్ళకొండ. కోప్పు కొండమ్మ.కోండలు కోంత మేరకు సర్వేలు పనులు నిర్వహించిన అడ్డ కొండ చుట్టు పక్కల గ్రామాల పేదలు సాగులో ఉన్న వారికి కనీసం సర్వేచేయ లేదన్నారు దీని వలన వందలాది మంది గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత పేదలు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వక పోగా భూ బ్యాంక్ పేరు చెప్పి ఉన్న భూము ఎలా లాక్కోవాలని చూస్తుందని తెలిపారు, తరతరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వక పోవడంతో ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు స్కీములు పియం కిషాన్ రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లెదన్నారు ఆదివాసిల పట్ల ప్రభుత్వ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తందని అగ్రహారం వ్యక్తం చేశారు ఉన్నతాధికారులు ఆదేశాలు పట్టించుకోని అదికారులపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేసారు

అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ఇప్పటికే మూడు కొండలు సర్వే పనులు పూర్తి చేసామని రిసర్వేలు జరుగుతున్నందున సర్వేయర్ల కొరత ఉందని ఎప్రిల్ 15 నుండి అడ్డు కొండ చుట్టూ పేదలు సాగులో ఉన్న భూములు అన్ని సర్వే పూర్తి చేసి అసైన్డ్ రికార్డు తయారు చేసి ఉన్నతాధి కారులకు పట్టాలు ఇవ్వాలని కోరుతామని తెలిపారు ఈకార్యక్రమంలో బూరుగు. పోతురాజు. సోమల. రాజారావు. పాడి.చిన్నారి. నందిల.రాజులమ్మ. సోముల. వరలక్ష్మి. సోముల.కోండమ్మ. కోట.అప్పారావు. అధిక సంఖ్యలో గిరిజనలు మహిళలు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఆరోగ్య క్లినిక్ భవనం

### - అందరికీ...వైద్యం అందని ద్రాక్షనా..?



**దుంబ్రిగుడ, మార్చి 26 ( మనం న్యూస్ ):** గ్రామీణ ప్రాంతాల ప్రజలకి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వైసిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు నిర్మాణ దశలోని ఏళ్లు గడుస్తున్న నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల పునాది స్థాయిలో, మరికొన్ని చోట్ల మొండి గోడలతో పలుచోట్ల స్లాబ్ స్థాయిలో దర్శనమిస్తున్నాయి. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలోనే వదిలేశారు. జాతీయ ఆరోగ్య మిసన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల కిందట ఆయుష్మాన్ భరత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అప్పటి జగన్ ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఒక్కొక్క హెల్త్ సెంటర్కు రూ. 20 లక్షల వ్యాయాయంతో మంజూరు చేశారు. కోట్ల నిధులు బుగ్గిపాలు అయ్యాయని పలువురు ఆరోపిస్తున్నారు. మన్యంలో ఆరోగ్య సమస్య చిన్నదైన పెద్దదైన మండల ఆరోగ్య కేంద్రాలకు, జిల్లా ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడుతుంది. విలేజ్ హెల్త్ క్లినిక్ లు భవన నిర్మాణాలు చేపట్టగలిగితే గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడతాయి. మధు మోహం, బిపి, షుగర్ ప్రాథమిక వైద్యం తదితర చికిత్సలు స్థానికంగానే అందుతాయని పంచాయితీ ప్రజలు కోరుతున్నారు. మండలంలోని ఎనిమిది హెల్త్ క్లినిక్ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం దశలోని మిగిలి ఉన్నాయి. ఏది కూడా పూర్తికాని దుస్థితి. కొల్లాపుటు పంచాయితీ సందివలస గ్రామంలో ఉన్న హెల్త్ క్లినిక్ భవనం స్లాప్ దశలో పూర్తి అయి తలుపులు కిటికీలు లేకుండా నిరుపయోగంగా దర్శనం ఇస్తుంది. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి భవన నిర్మాణాలు పూర్తి చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

## ఈదటం ఎస్సీ కోలనీలో సిసి రోడ్డు నిర్మాణం



**పాయకరావుపేట,, మార్చి 26 ( మనం న్యూస్ ):** మండలం లోని ఈదటం ఎస్సీ కోలనీలో గురువారం సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. పంచాయతీ 6 వ వార్డు మెంబరు మేకా నూకరత్నం ఆధ్వర్యంలో ఈ రోడ్డు నిర్మాణం జరిగింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు 4.5 లక్షలతో ఈ సిసి రోడ్డు నిర్మించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మేకా మురళీ ప్రసాద్, జనసేన పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షులు ఎగదాసు నానాజీ, గ్రామ శాఖ అధ్యక్షులు కాసపు గోవిందు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

## కౌమార గర్భధారణ నివారణపై అవగాహన

### - బాలికల భవిష్యత్తు రక్షణకు చర్యలు



**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ):** జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత శాఖ విశాఖపట్నం ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్ 1098, సఖి వన్ స్టాప్ సెంటర్ సంయుక్తంగా నగరంలోని ఏఎస్ రాజా మహిళా కళాశాలలో విద్యార్థినుల కోసం “కౌమార గర్భధారణ నివారిద్దాం – బాలికల భవిష్యత్తును కాపాడదాం” అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ అధికారి కే. హరికృష్ణ మాట్లాడుతూ, “బాలికల రక్షణే నవ సమాజ స్థాపనకు పునాది” అని పేర్కొన్నారు. విద్యార్థినులు సమాజంలో చైతన్యవంతులుగా మారి బాలికల హక్కుల పరిరక్షణలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. బాలికల భద్రత, ఆరోగ్య హక్కుల ప్రాముఖ్యతను వివరించారు.ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్స్టిట్యూషనల్ కేర్) డి. చంద్రశేఖర్ మరియు వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ జి. శరణ్య మాట్లాడుతూ – బాల్య వివాహాల నిరోధంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలను వివరిస్తూ, ఇటువంటి ఘటనలను అడ్డుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు.కౌమార దశలో శారీరక మార్పులు, లైంగిక ఆరోగ్యం, గర్భధారణపై సరైన అవగాహన కలిగి ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రతి బాలిక ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు ప్రభుత్వ వృత్తి విద్యా అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. గ్రామ స్థాయిలో బాల పంచాయతీలు, గ్రామ సభల్లో బాలికల సమస్యలపై చర్చలు జరిపి సామాజిక మార్పుకు దోహదపడాలని పిలుపునిచ్చారు.చైల్డ్ లైన్ కేసు వర్కర్ పి. అంబేద్కర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలు, కేసుల గుర్తింపు విధానం, అలాగే 100, 181, 112 వంటి అత్యవసర హెల్ప్ లైన్లపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

# 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

## - మండలంలో ఉన్నత స్థాయి బృందం పర్యటన



**మాడుగుల, మార్చి 26 ( మనం న్యూస్ ) :** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పి4 (పి4) విధానంలో భాగంగా అనకాపల్లి జిల్లా మాడుగుల మండలంలోని తాటిపర్తి, శంకరం గ్రామాల్లో బుధవారం ఉన్నత స్థాయి అధికారుల బృందం పర్యటించింది. 2029వ సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

గ్రామాల్లోని అత్యంత పేదరికంలో ఉన్న 'బంగారు కుటుంబాలను' అధికారులు నేరుగా కలిసి, వారి ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను మరియు జీవన ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న గ్రామ సంఘాల సహాయకుల (విఓఎ) పనితీరును బృందం నిశితంగా గమనించింది. ముఖ్యంగా ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో వారి పాత్రను వివరించారు. విఓఎలు తమ మొబైల్ యాప్‌లను ఎంతవరకు సమర్థవం తంగా వాడుతున్నారో, సాంకేతికత ద్వారా పథకాలను ప్రజలకు ఎలా చేరువ చేస్తున్నారో అధికారులు స్వయంగా పరిశీలించారు. గ్రామాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు చేకూరుతున్న ప్రయోజనాల పై అధికారులు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రమణి, తాటిపర్తి, శంకరం గ్రామ సచివాలయ సిబ్బంది, విఓఎలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పేద కుటుంబాల ఆర్థిక ఎదుగుదలే కీలకమని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

# వార్షిక కల్యాణం,చందనోత్సవ ఏర్పాట్లపై ఈఓ క్షేత్రస్థాయి పర్యవేక్షణ

**సింహాచలం , మార్చి 26 ( మనం న్యూస్ ) :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించబడే వార్షిక కల్యాణోత్సవం (మార్చి 29) మరియు చందనోత్సవం (ఏప్రిల్ 20) సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు గురువారం ఉదయం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పర్యవేక్షించారు. ఈ నెల 29న జరగనున్న స్వామివారి వార్షిక కల్యాణోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, కల్యాణ వేదిక వద్ద ఏర్పాట్లు, క్యూ లైన్ల నిర్వహణ, అలాగే భక్తులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్ 20న జరగనున్న అత్యంత పవిత్రమైన చందనోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని, కొండపైన చేపట్టాల్సిన ఇంజనీరింగ్ పనులను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా క్యూ లైన్ల పటిష్టత, హోల్డింగ్ ఏరియాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ పాయింట్ల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. పర్యటనలో భాగంగా ప్రతి విభాగాన్ని స్వయంగా తనిఖీ చేస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను గడువు లోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తులకు తాగునీరు, సరిపడా లైటింగ్, సూచిక బోర్డుల ఏర్పాటు విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అలాగే స్వామివారి రథానికి జరుగుతున్న పెయింటింగ్ పనులను పరిశీలించిన ఈఓ, పనులు ఇంకా పూర్తికాక పోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసి, నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన వాష్‌రూమ్‌లను స్వయంగా పరిశీలించి, అక్కడ ఉన్న చిన్నపాటి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లైటింగ్ వ్యవస్థను మరింత మెరుగుపరచి, భక్తులకు సౌకర్యవంతమైన దర్శన వాతావరణం కల్పించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈఓ జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ, స్వామివారి ఈ రెండు ప్రధాన ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో నిర్వహించేందుకు దేవస్థాన యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని తెలిపారు.

# అభిమానుల ఆధ్వర్యంలో వైభవంగా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు



**టెక్కలి, మార్చి 26 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని కలిగిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు టెక్కలి నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు ప్రజాభిమానాన్ని ప్రతిబింబించేలా ఘనంగా సాగాయి. టెక్కలి నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేశారు. అదేవిధంగా పేదలకు పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేయడం, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్నదాన కార్యక్రమాలు కూడా పలు ప్రాంతాల్లో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మంత్రి అచ్చెన్నాయుడు ప్రజా సేవ, నాయకత్వం పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై పనిచేసే నాయకుడిగా ఆయనకు అపారమైన ఆదరణ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సేవే తన ధ్యేయమని, మరింత కృషితో ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలిపారు.

# డిజిటల్ అరెస్ట్ అంటే వెంటనే అప్రమత్తం అవ్వండి : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్




**విజయనగరం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** సైబరు మోసాలు, వాట్సాప్ కాల్‌లో అరెస్ట్ చేయడం (డిజిటల్ అరెస్ట్) వంటి మోసాల పట్ల అవగాహన లోపం కారణంగా ఇటీవలి కాలంలో ప్రజలు మోసాలకు గురవుతున్నారని, ఇటువంటి సైబరు మోసగాళ్ళు, వారు చెప్పే మాయ మాటలు పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వాట్సాప్ కాల్‌లో అరెస్ట్ చేయడం (డిజిటల్ అరెస్ట్) పేరుతో సైబరు మోసాలు పెరుగుతున్నాయన్నారు. కొంతమంది సైబరు మోసగాళ్ళు తాము పోలీసు అధికారులు, సిబిఐ, ఈడి వంటి సంస్థల అధికారులు అని చెప్పుకొని వీడియో కాల్స్, ఫోన్ కాల్స్ ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. ఈ విధంగా సైబరు మోసగాళ్ళు ప్రజలను ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని మీ ఆధార్, బ్యాంక్ ఖాతాలు లేదా మొబైల్ నంబర్ క్రైమ్‌లో ఉపయోగించబడిందని, మీ పిల్లల పై డ్రగ్స్ కేసు నమోదు య్యిందని చెబుతూ, "మీరు అరెస్ట్‌లో ఉన్నారు" అని నమ్మిస్తారని, తద్వారా, మీపై కేసు నమోదు చేయకుండా ఉండటానికి డబ్బులు పంపాలని ఒత్తిడి చేస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. వాస్తవానికి వాట్సాప్ కాల్‌లో అరెస్ట్ చేయడం (డిజిటల్ అరెస్ట్) అనే విధానం భారతదేశంలో లేదని, పోలీస్ లేదా ఇతర దర్యాప్తు సంస్థలు వీడియో కాల్ ద్వారా ఎవరినీ అరెస్ట్ చేయవని, ఇది పూర్తిగా సైబరు మోసగాళ్ల పని అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోనులు చేస్తే సమాచారాన్ని డయల్ 100/112 లేదా 1930కు అందించాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. జి ఓ వి. ఐ ఎన్ (ఆంగ్లంలో) ఫిర్యాదు చేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. అదే విధంగా సైబరు నేరాలకు పాల్పడే మోసగాళ్ళు ప్రజల వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగు వివరాలు, ఓ.టి.పి.లు, సివివి, పాస్వర్డులు లాంటి అంశాలను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున, వాటిని ఎట్టి పరిస్థితుల్లోని ఇతరులతో పంచుకోవద్దని, గోప్యత పాటించాలన్నారు. ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ చలానాల పేరుతో, గ్యాస్ బుకింగ్ పేరుతో లింకులు మరియు ఎపికె ఫైల్స్ పంపి ప్రజలనుండి సైబర్ నేరగాళ్ళు దోచుకుంటున్నారన్నారు. ప్రజల ఆసక్తిని గమనించి, సైబరు నేరగాళ్ళు వారి మొబైలు ఫోన్లకు కొన్ని లింకులు, ఎపికె ఫైల్స్, క్యూఆర్ కోడ్స్, సందేశాలను, ఈ-మెయిల్ పంపి, వారి బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును కాజేస్తున్నారన్నారు. అదే విధంగా ఆన్-లైన్ లోన్ యాపుల వైపు వెళ్ళవద్దని ప్రజలను కోరారు. ఈ దాడులను నియంత్రించేందుకు ప్రజలు సైబరు మోసాలు పట్ల అవగాహన పెంచుకోవాలని, అనుమానస్పద లింకులు, ఎపికె ఫైల్స్ పై క్లిక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు.

## గ్రామ ప్రగతిలో భాగస్వామ్యం ఎప్పుడూ ఉండాలి : జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర



**ముంచంగిపుట్టు , మార్చి 26 ( మనం న్యూస్ ) :** ఈ ఐదేళ్లలో గ్రామ ప్రగతికి చేసిన కృషిని ఇక్కడితోనే ఆపేయకుండా జీవితాంతం కొనసాగించాలని పదవులకు, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పిలుపునిచ్చారు. ముంచంగిపుట్టు మండలంలో 23 గ్రామపంచాయతీ సర్పంచులను దాసరి పుట్టులోని తన క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. ఏప్రిల్ నాలుగో తేదీతో వారి పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో పల్లె ప్రగతి రథసారథులు సర్పంచులకు సత్కారం పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామాభివృద్ధిలో సర్పంచులు అందించిన కృషిని కొనియాడారు పార్టీలు కచ్చితంగా రాజకీయాల కతీతంగా మండల అభివృద్ధిలో తనకు ప్రతి ఒక్కరు ఓ అన్నగా తమ్ముడుగా చెల్లిగా అక్కగా నిలబడ్డారన్నారు. ఎక్కడా లేని విధంగా ముంచంగిపుట్లో ప్రతి గ్రామంలోనూ తమ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలకతీతంగా పనిచేసిన సందర్భాలను చూడగలిగానన్నారు. భగవంతుడు రూపంలో జగన్మోహన్ రెడ్డి తనకు రాజకీయంగా సేవ చేసే భాగ్యాన్ని అందించారని దానిని శక్తివంచన లేకుండా మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి నిధులు కేటాయించి పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధికి కృషి చేసేందుకు ప్రతి సర్పంచ్ సహకారం అందించారన్నారు. సర్పంచులతో తాను ఎప్పుడూ సోదర భావంతోనే మెలిగాను తప్ప రాజకీయ కోణంలో ఎప్పుడూ చూడలేదని తన శక్తి మేరకు ఆ సర్పంచ్ కోరిన కోరకపోయినా అభివృద్ధి చేయడానికి ప్రయత్నించానన్నారు సర్పం చులు కూడా తమ గ్రామం అభివృద్ధి చెందాలని ఎమ్మార్వో వచ్చిన ఎమ్మెల్యే వచ్చిన జడ్పీ చైర్పర్సన్ వచ్చిన ఏ ప్రజా ప్రతినిధి అధికారి ఎవరు వచ్చినా అన్ని పనులు మానుకొని వారి చుట్టూ తిరిగిన పరిస్థితులు చూసాను అన్నారు. గ్రామాభివృద్ధిలో ఈ ఐదేళ్లు మాత్రమే సేవలందిస్తే సరిపోదని రాజకీయాల్లో ఉన్న లేకపోయినా గ్రామాభివృద్ధికి మాత్రం ఖచ్చిత ంగా సేవలు అందించాలని ఆమె సూచిం చారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పద్మా రెడ్డి, జగబంధు,సర్పంచులు జర్రెలు నొబీనా, జనం నోయినా, నాయకం భాగ్య వతి, గల్లెల పూలమెత్తి, మట్టం బంగారమ్మ, డంగాయతి పోర్తిమ, కిల్లో రాజమ్మ, కిముడు వసంత, మట్టం ముక్తమ్మ, సీసా పార్వతి, కిరసాని మిల్కీ, వంతాల రత్న, సిరగం నర్సింగరావు, వెంగడ రమేష్, మండి బాబురావు, దొర నీలకంఠం, పాండురంగ స్వామి, వంతల గంగాధర్, వండెబు లక్ష్మణ్, సీసా సుభాష్ చంద్ర, కొర్ర త్రినాథ్, కోడా శివశంకర్ వంతాల ధనియా పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం ముహూర్తపు రాట

**- దారకొండలో ఆధ్యాత్మిక ఉత్సాహం**



**గూడెంకొత్తవీది, మార్చి 26 ( మనం న్యూస్ ) :** మండలంలో దారకొండ కోలనీలో శ్రీరామ నవమి సందర్భంగా భక్తి శ్రద్ధల నడుమ సీతారాముల కళ్యాణం ముహూర్తపు రాట వేడుక ఘనంగా నిర్వహించారు. గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ సీతారాముల దేవాలయం లో ఈ కార్యక్రమం జరిగింది. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముహూర్తపు రాట వేడుక భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంచింది. మూడవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీసీతా రాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి కళ్యాణం శుక్రవారం ఉదయం 11:30 గంటలకు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పవిత్ర వేడుకకు భక్తులందరూ హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సుంకరి దార ప్రసాద్, సభ్యులు తగ్గి రాజారావు, చిన్నారావు, సుంకరి విష్ణుమూర్తి, గడుతూరి గిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుక గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచుతూ, సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది.

## వాడమామిడి గ్రామంలో భూహక్కు పత్రాల పంపిణీ

**- రైతులకు ప్రభుత్వం కీలక బహుమతి : తహసిల్దార్ అన్నాజిరావు**



**గూడెంకొత్తవీధి, మార్చి 26 ( మనం న్యూస్ ) :** మండలంలో జీకేవీధి పంచాయతీ వాడమామిడి గ్రామంలో 2వ తారీఖున రీసర్వే భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అన్నాజీరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూసర్వే భూహక్కుల సంస్కరణలు రైతులకు భద్రతను కల్పించే దిశగా కీలక అడుగులని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియ ద్వారా భూములపై ఉన్న వివాదాలు తగ్గి, ప్రతి రైతుకు స్పష్టమైన హక్కులు లభిస్తాయని చెప్పారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ పత్రాలు రైతులకు బ్యాంకు రుణాలు పొందడంలో, పంటల పెట్టుబడులు పెంచుకోవడంలో, భవిష్యత్ భూసంబంధిత సమస్యలను నివారించడంలో ఎంతో సహాయపడతాయని వివరించారు. పారదర్శకతతో కూడిన భూ పరిపాలనను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి రైతు తన భూమిపై పూర్తి హక్కు సాధించేలా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని రైతులకు న్యాయం జరిగి, వ్యవసాయాభివృద్ధికి కొత్త ఊపిరి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బొంతువలస ఘాట్ రోడ్డులో డీజిల్ వాహనం బోల్తా

**- రెండు గంటల పాటు రాకపోకలు నిలిపివేత**



**గూడెంకొత్తవీది, మార్చి 26 ( మనం న్యూస్ ) :** మండలంలోని బొంతువలస ఘాట్ రోడ్డులో గురువారం సాయంత్రం డీజిల్ తరలిస్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. జాతీయ రహదారి నిర్మాణ పనులకు ఇంధనం సరఫరా చేయడానికి ఏలేశ్వరం నుంచి బయలుదేరిన ఈ వాహనం, ఘాట్ రోడ్డులోని నిటారుగా ఉన్న అప్పు ఎక్కలేక అదుపు తప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా సుమారు రెండు గంటల పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడి, వాహనాలు ఇరువైపులా నిలిచిపోయాయి. అనంతరం స్థానికుల సహాయంతో వాహనాన్ని రోడ్డుపక్కకు తరలించడంతో ట్రాఫిక్ మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడం ఊరట కలిగించింది. ఘాట్ రోడ్లపై ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు

## భీమిలికి రూ.38.96 కోట్ల జల్ జీవన్ మెషీన్ నిధులు

**భీమునిపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** జల్ జీవన్ మెషీన్ కింద గ్రామీణ మంచినీటి వ్యవస్థను పటిష్టం చేయడం కోసం భీమిలి నియోజకవర్గానికి రూ. 38.96 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 79 పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేసేలా స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ఆదేశాలిచ్చారు.

భీమిలి నియోజకవర్గంలో పెండింగ్ పనులకు అధిక నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీసుకువెళ్లడంతో భారీగా నిధులు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల పనులకు గాను రూ. 1,814 కోట్లు కేటాయించారు.

## మంగళగిరి లో పల్లా ప్రజా దర్బార్

**ఒకటి తరువాయి**

**మంగళగిరి , మార్చి 26 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కార్యకర్తలు, నాయకులు, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను స్వయంగా విని, కొన్నింటికి వెంటనే పరిష్కార మార్గాలు చూపగా, మిగిలిన వాటిపై సంబంధిత అధికారులతో చర్చించి వేగంగా పరిష్కారం చేయాలని సూచించారు.

## అక్రమ ఇసుక రవాణా పై అడ్డుకట్ట వేసిన పిసా కార్యదర్శి పిసా సెక్రటరీ గ్రామ యువత!

**పెదబయలు , మార్చి 26 ( మనం న్యూస్ ) :** పిసా గ్రామసభ కు బేకాతరు చేస్తున్న అధికారులు చర్యలు చేపట్టని రెవెన్యూ సిబ్బంది అక్రమంగా రెండు మండలాల అక్రమ రవాణా ఇసుక క్వారీలపై ఆందోళన చేస్తున్న పీసా కార్యదర్శి రాజుబాబు పంచాయతీ సర్పంచ్ వార్డు మెంబర్లు అడ్డుకట్ట అల్లూరు జిల్లా పెదబయలు మండలం అరుణ కోట పంచాయతీ చుట్టుమట్ట గ్రామ సమీపంలో అక్రమ ఇసుక క్వారీలను అడ్డుకట్ట వేసిన గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు పీస కార్యదర్శి క్వారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు తాసిల్దార్ కార్యాలయంలో ముందు రోజుగా తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు గ్రామసభ తీర్మానం ఆమోదం లేకుండా అక్రమ ఇసుక రవాణాకు చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందించినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం ద్వారా రాత్రులు పగలు యూనిట్ కాస్ట్ 6000 నుండి 7000 వరకు కిలోమీటర్లు పరిధిల్లేకుండా అక్రమ వసులు పాల్పడుతున్నారని భూగర్భ జలాలు లోతట్టు ప్రాంతంలో కుంగిపోతున్నాయని వాటిని అడ్డుకట్ట వేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ఉచిత ఇసుక రవాణాన్ని చేసుకోవాలని మేము ఆపుకోలేమని అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు దీనిపై చర్యలు చేపట్టల్ లేమని అధికారులు చేతులు దులుపు కుంటే ఇసుకను ఆపలేని పరిస్థితి నెలకొందని డిమాండ్ చేశారు దీనిపై పలుమార్లు స్పందన కార్యక్రమానికి పాడేరులో ఇచ్చినప్పటికీ నేటికీ ప్రాజెక్ట్ అధికారి గాని జిల్లా కలెక్టర్ గాని ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు దీనిపై గ్రామసభ అన్ని గ్రామ సభల తీర్మానంతో ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధి త మండల పరిషత్ అధికారులు రెవెన్యూ సిబ్బంది తక్షణమే చొరవ చూపించి ప్రభుత్వ ఆదేశించిన క్వారీలనే రవాణా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మానికి పంచాయతీ సర్పంచ్ మత్యలింగం తెలుగుదేశం యువ నాయకులు బాలకృష్ణ రామ్ చందర్ పిస కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు నిర్మాణ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి
- ఏపీ రైతు కూలీ సంఘం డిమాండ్ .మారిన రహదారులు



**చోడవరం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** మార్చి 26, చోడవరం మేజర్ పంచాయితీ, ప్రధాన బి.ఎన్.రోడ్డు లో పారిశుద్ధ్య నిర్వహణకు, డ్రైనేజీ కాలువలు నిర్మాణానికి పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు డిమాండ్ చేశారు. ఏపీ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ప్రజారోగ్య పరిరక్షణ చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ గురువారం పంచాయతీ కార్య నిర్వాహణా ధికారి కె. శ్రీనివాసరావుకు వినతిపత్రం అంద జేశారు. ఆర్టీసి కాంప్లెక్స్ నుండి పనులు మొద లెట్టి రత్నం రెస్టారెంట్, పంచాయితీ శివారు వరకు జె.సి.బి యంత్రాలుతో యుద్ధ ప్రాతిపదికన అహర్నిశలు కష్టపడి సైడ్ కాలువలకు గోతులు తవ్వించి, వదిలేయడంతో కూడుకు పోతున్నా



యని తెలిపారు. రహదారులపై మురుగునీరు ప్రవహించకుండా, అపారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం, ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లి తక్షణమే సమస్యలు పరిష్కరిం చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు....

గోతులు తవ్వి నెలలు దాటుతున్నను, డ్రైనేజీ, పారిశుద్ధ్య కాలువల నిర్మాణాలు చేపట్టకపోవడంతో మెయిన్ రోడ్ లో మురుగునీరు వాడుకనీరు రోడ్లపైనే ప్రవహిస్తూ విపరీతమైన దుర్వాసన, రాకపోకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నా యింటూ మహిళలు, ప్రజలు ఆందోళన చెందు తున్నారు. అంతేగాక త్రాగునీటి కళాయిల్లో తరచు మురుగు నీరు వస్తుందని మహిళలు స్థానికులు తరచూ ఆరోపిస్తున్నారు.

బి.ఎన్. రోడ్ లో లక్ష్మీపురం రోడ్డుకి ఎదురు గా గల మోదమాంబ బాలాజీ వైన్స్ దగ్గరలో గోతులు తవ్వకపోవడం వెనుక కారణాలు ఏమిటనే అనుమానాలు మొదల య్యాయి. గోతులను సగం సగం తవ్వి వది లేయడం వలన మురికి నీరు, వ్యర్థాలు ప్రధాన రహదారి లోకి వచ్చేస్తూ రహదారులు డ్రైనేజీని తలపిస్తూ, అంటూ వైరస్ వ్యాధులను వ్యాప్తి చేస్తున్నాయి. రత్నం రెస్టారెంట్, సాయిరాం, సాయిరాం గ్రాండ్, సంజీవని ఆసుపత్రి నుండి వస్తున్న వ్యర్థాలు కారణంగా తరచు పారిశుద్ధ్య సమస్యతో ప్రభుత్వ కాలేజీ నుండి కాంప్లెక్స్ వరకు ప్రధాన రహదారి డ్రైనేజీలను తలపిస్తోంది.

ప్రధాన రహదారిలో రత్నం రెస్టారెంట్, పలు హోటల్స్, దుకాణాలు నుండి వస్తున్న వ్యర్థాలు పోయేందుకు డ్రైనేజీలు ఏర్పాటుతో అపారిశుద్ధ్య సమస్య తీరగలదని, ప్రధాన రహదారిలో పంచాయతీ అధికారులు డ్రైనేజీల కోసం తవ్వి వదిలేసిన గోతులను కొన్ని దుకాణాలు వారు ఇబ్బందులు దృష్ట్యా మూసేస్తున్నారని తెలియజేశారు. పంచాయితీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మెయిన్ రోడ్ లో డ్రైనేజీ లు నిర్మించాలని, అపారిశుద్ధ్యం నుండి ప్రజా రోగ్యాన్ని కాపాడాలని ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నారు.

## గంగవరం పోర్ట్ కు భద్రత పై స్వర్ణం అవార్డ్



**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** భారతదేశంలోని అత్యంత లోతైన అత్యంత ఆధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం పోర్ట్, సి ఐ ఐ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025లో పోర్ట్స్ ఉ లాజిస్టిక్స్ కేటగిరీ కింద 2025 సంవత్సరానికి గాను ఉత్తమ భద్రతా ప్రదర్శనకారిగా ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డును అందుకుంది. ఈ గుర్తింపు, కార్యాలయ భద్రత, కార్యాచరణ శ్రేష్ఠత మరియు సుస్థిర పద్ధతుల పట్ల ఏజిపిఎల్ అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. సురక్షితమైన మరియు సమర్థవంతమైన పని వాతావరణాన్ని నిర్ధారించడానికి, ఈ పోర్ట్ నిరంతరం అధునాతన భద్రతా ప్రోటోకాల్‌లు, సాంకేతికత ఆధారిత వ్యవస్థలు మరియు ఉద్యోగుల కేంద్రీకృత కార్యక్రమాలను అమలు చేస్తూ వస్తోంది. గత కొన్నేళ్లుగా ఏజిపిఎల్ భద్రత మరియు సుస్థిరతకు సంబంధించి అనేక జాతీయ గుర్తింపులను పొందింది, తద్వారా సముద్ర మరియు లాజిస్టిక్స్ రంగంలో సురక్షితమైన, బాధ్యతాయుతమైన మరియు సుపరిపాలనతో కూడిన కార్యకలాపాలను ప్రోత్సహించడంలో తన నాయకత్వాన్ని పునరుద్ఘాటించింది. ఏ జి పి ఎల్ లో చేపట్టిన కీలక భద్రతా కార్యక్రమాలలో ఇవి ఉన్నాయి: స్థిరపడిన జాతీయ మరియు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే సమగ్ర భద్రతా నిర్వహణ వ్యవస్థలు. ఉద్యోగులు మరియు భాగస్వాములలో బలమైన, సహకారపూరిత భద్రతా సంస్కృతిని పెంపొందించడానికి క్రమం తప్పని భద్రతా ఆడిట్‌లు, తనిఖీలు మరియు శిక్షణా కార్యక్రమాలు. సంసిద్ధతను బలోపేతం చేయడానికి మరియు వేగవంతమైన సంఘటన నిర్వహణను సాధ్యం చేయడానికి అధునాతన అగ్నిమాపక భద్రత మరియు అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాలను మోహరించడం, కార్యాచరణ ప్రమాదాలను నిజ సమయంలో పర్యవేక్షించడానికి మరియు సమర్థవంతంగా తగ్గించడానికి సాంకేతికత ఆధారిత భద్రతా పరిష్కారాల ఏకీకరణ. పోర్ట్ కార్యకలాపాల అంతటా డ్రైవర్ శ్రేయస్సు, రహదారి భద్రతను ప్రోత్సహించడం మరియు అలసట సంబంధిత ప్రమాదాలను తగ్గించడంపై దృష్టి సారించి వాహన నిర్వహణ వ్యవస్థను అమలు చేస్తుంది. ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ "సీఐఐ ఆంధ్రప్రదేశ్ నుండి ప్రతిష్టాత్మకమైన 'ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025'ను అందుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఇది అదానీ గ్రూప్‌కు ఒక నిజమైన మైలురాయి. ఈ అవార్డు, తమ సిబ్బంది మరియు భాగస్వాముల భద్రత, శ్రేయస్సును నిర్ధారించడంలో పోర్ట్ అంకితభావానికి నిదర్శనం. అదే సమయంలో, కార్యాచరణ పనితీరును నిరంతరం మెరుగుపరుస్తూ, తమ భద్రతా రోడ్‌మ్యాప్‌ను మెరుగుపరచడానికి, ఆవిష్కరణలు, మానవ-కేంద్రీకృత ప్రక్రియలు మరియు క్రమబద్ధమైన అమలు ద్వారా బాధ్యతాయుతమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పోర్ట్ కార్యకలాపాలను నడపడానికి పోర్ట్ కట్టుబడి ఉందని పేర్కొంది.



**కుటుంబ సమేతంగా శ్రీ దుర్గమ్మను దర్శించుకున్న గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,సతీమణి విజయ మాధవి. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. తన పుట్టినరోజు సందర్భం గా అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు గారు తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు : మార్చి 26 ( మనం న్యూస్ )**

## శ్రీ స్వామివారి చందనోత్సవ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ మరియు సీపీ సమీక్ష

**సింహాచలం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** ఏప్రిల్ 20న అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవం (నిజరూప దర్శనం) వేడుకలకు సంబంధించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధీర ప్రసాద్, ఐఏఎస్ మరియు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి , ఖూూ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఆలయ కార్యనిర్వహణ అధికారి జె. వెంకటరావుతో కలిసి కలెక్టర్ మరియు సీపీ, జివిఎంసి కమిషనర్, క్షేత్రస్థాయిలో పర్యటించి, భక్తుల రద్దీని క్రమబద్ధీకరించే మార్గాలను, క్యూలైన్లను క్షుణంగా పరిశీలించారు. 1500, ?1000 మరియు ?300 టికెట్ల క్యూలైన్లు ఎక్కడ మొదలవుతున్నాయి, భక్తులు ఏ మార్గం ద్వారా వెళ్లాలి అనే అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించేలా సూచిక బోర్డులను (ాఅస్త్రఋస్త్రవ దీఞుతీసం) ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యార్థము ఉచిత మార్గము ద్వారా స్వామివారిని దర్శించుకునే భక్తులకు రెండు మార్గాల ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఇఓ స్పష్టం చేశారు క్యూలైన్ల వెంబడి తాగునీరు, వాష్‌రూమ్స్, అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు ఎమర్జెన్సీ గేట్లు మరియు భక్తులు వేచి ఉండేలా హోల్డింగ్ ఏరియాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నార్త్ రాజగోపురం నుండి అన్నదాన భవన్ వరకు భక్తులు వెళ్లే మార్గాలను స్వయంగా పరిశీలించి, భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ అధికారులకు సూచించారు. కొండపైన బస్ కాంప్లెక్స్ వద్ద భక్తులు బస్సు ఎక్కే మరియు దిగే ప్రదేశాల్లో పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని, రద్దీని క్రమబద్ధీకరించేలా ఇంజనీరింగ్ విభాగం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొండపైన పార్కింగ్ స్థలం తక్కువగా ఉన్నందున, ప్రైవేట్ వాహనాలను నియంత్రించాలని నిర్ణయించారు. కేవలం 120 కార్లకు మాత్రమే అనుమతినిస్తూ, వాటికి౹= కోడ్ ఆధారిత పాసులను జారీ చేయాలని కలెక్టర్ మరియు సీపీ స్పష్టం చేశారు. వేడుక అంతా పారదర్శకంగా, సురక్షితంగా జరిగేలా ప్రతి క్యూలైన్ మరియు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వీటిని పర్యవేక్షించడానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యవేక్షణ అనంతరం జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈఓ జల్లేపల్లి వెంకటరావు సాదర స్వాగతం పలికారు. ముందుగా మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్న అనంతరం వారు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, ఈఓ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా ఆఫీసర్స్, పోలీస్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి గాదిరాజు ప్యాలెస్ లో
# అంతర్జాతీయ పారిశ్రామిక ఇంజనీరింగ్ ఉత్పత్తుల ప్రదర్శన




**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** పారిశ్రామిక నగరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం విశాఖపట్నం. స్థానిక బీచ్ రోడ్డులోని గాదిరాజు ప్యాలస్ నందు మార్చి 27, 28, 29 తేదీలలో మూడు రోజులు పాటు పారిశ్రమిక మరియు ఇంజినీరింగ్ రంగాలలో వ్యాపార అవకాశాలు కల్పించే వస్తు ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు ఇండోర్ ఇన్ఫోలైన్ డైరెక్టర్ ఆర్.కె.అగర్వాల్, పీ హెచ్ డీసీసీఐ డైరెక్టర్ నీరజ్, వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సుదర్శన్ స్వామి తెలిపారు. ఈ అంతర్జాతీయ ప్రదర్శనను ఇండోర్ ఇన్ఫోలైన్ ప్రైవేట్ లిమిటెడ్, పీ హెచ్ డీసీసీఐ మరియు వైజాగ పట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఌ ఇండస్ట్రీ వారి సహకారంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో పరిశ్రమల భవిష్యత్తు మార్గదర్శకాలు, పారిశ్రామిక రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన మరియు నవీన ఆవిష్కరణలు గురించి పరిశ్రమల నిపుణులు మరియు ఔత్సాహికులు తెలుసుకొనుటకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ ప్రదర్శనలో హైదరాబాద్, ముంబై, బెంగళూరు, చెన్నై, న్యూఢిల్లీ, కోల్‌కతా, నాగ్‌పూర్ మరియు విజయవాడ వంటి నగరాల నుండి దేశవ్యాప్తంగా నున్న సుమారు 70 మందికి పైగా పరిశ్రమలకి చెందిన వారు ఇండస్ట్రియల్ ఆటోమేషన్, మెషిన్ టూల్స్, బేరింగ్‌లు, స్విచ్‌గేర్‌లు, వెల్డింగ్ పరికరాలు, పవర్ టూల్స్, హ్యాండ్ టూల్స్, కటింగ్ టూల్స్, శాస్త్రీయ పరికరాలు, ల్యాబ్ పరికరాలు, మెటీరియల్ హ్యాండ్లింగ్ వంటి ఉత్పత్తులు, భద్రతా ఉత్పత్తులు, నిర్వహణ ఉత్పత్తులు తోపాటు మరెన్నో వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారన్నారు. ఈ ప్రదర్శన సందర్శనకు సుమారు 10,000 మంది వస్తారని ఆశిస్తున్నామన్నారు. నూతనంగా పారిశ్రామిక రంగంలో నికి అడుగుపెట్టాలి అనుకునే ఔత్సాహికులకు ఈ ప్రదర్శనలో విభిన్న ఉత్పత్తులు కార్యకలాపములు, పార్తిశ్రామిక పరిజ్ఞానం, నెట్ వర్కింగ్ మరియు పారిశ్రామిక వృద్ధికి కావలసిన సమాచారం లబ్ది చేకూరుస్తాయని చెప్పారు. ఈ ప్రదర్శన స్థానిక పరిశ్రమలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి, వైజాగ్ మరియు ఆంధ్రప్రదేశ్ లోని పరిశ్రమలకు అవసరమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని., ఈ ఎక్స్‌పో ఎంఎస్ఎం ఈ రంగానికి నెట్‌వర్కింగ్ కోసం ఒక గొప్ప అవకాశాన్ని అందిస్తుంది. ఎక్స్‌పోకు వచ్చే ప్రతి ఒక్కరికి వారికి తగిన వ్యాపార అవకాశం లభిస్తుందన్నారు. ఈ ప్రదర్శనలో సుమారు రూ.25 కోట్లు పైబడిన విలువ కలిగిన 5000 యూనిట్ల వివిధ పారిశ్రామిక ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ప్రముఖ జాతీయ మరియు అంతర్జాతీయ భాగస్వాములు ఈ ప్రదర్శనలో పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ఎక్స్‌పో ప్రదర్శన ఉదయం 11 నుండి సాయంత్రం 7 గంటల వరకు కొనసాగుతుందని ప్రవేశం పూర్తిగా ఉచితం అని చెప్పారు.

# పాడేరు లో రోడ్ విస్తరణ కు నీలి నీడలే..?

**- ముందుకు సాగని పనులు.. నోటీసుల వరకే పరిమితా...?**



**పాడేరు , మార్చి 26 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో దశాబ్దాల పాటు ప్రజానీకం ఎదురుచూస్తున్న రోడ్ విస్తరణ అభివృద్ధి పనుల కళా... కళా గానే మిగిలిపోయేటట్లు ప్రస్తుతం కనబడుతుంది నంటే అవుననే సమాధానంగా రాక తప్పడం లేదు... జిల్లా కేంద్రం ఏర్పడ్డప్పటి నుండి అధికార యంత్రాంగం రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని కంకణం కట్టుకొన్న మాట వాస్తవమే.... కాని ఆచరణకు వచ్చేసరికి అవరోధాలు ఎక్కువై పోయిశీది... అది ఇప్పటి వరకు వెంటాడు తూనే ఉంది. గతంలో హైకోర్టు కూడా 8వారాలు లోగా రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని స్పష్టంమైన ఆదేశాలు జారీ చేయడంతో ప్రస్తుత జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగం తో రోడ్లకు ఇరువైపుల ఉన్న బడ్డీలు తొలగించారు. హడావిడి చేస్తే అందరూ అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని ఆశించారు. కాని ఆశయాలకు అనుగుణంగా మాత్రం జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం చొరవ చూపాక పోగా ఎక్కడ వేసినా గొంగళి అక్కడే అనే చందంగా.. రోడ్ విస్తరణ పనులు అక్కడికక్కడే అర్ధాంతంగా నిలిచి పోగ... హడావిడి చల్లబడింది అక్రమార్కులు రోడ్కి ఇరువైపుల మళ్ళీ బడ్డీలు, చిన్న చిన్న దుకాణాలు రాత్రికి రాత్రే వేసినా పరిస్థితి నెలకొంది.

పాడేరు జిల్లా కేంద్రంలో గల పాడేరు రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని కోరుతూ స్వయాన పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు తో పాటు వైసీపీ నేతలు రోడ్ పైకి వచ్చి వరుసగా మూడు రోజుల పాటు ఆందోళన చేశారు.. దీంతో గిరిజనులంతా బాగానే మన ఎమ్మెల్యే స్పందిస్తున్నారని అంత భావించారు. కాని అది ఎంతో కాలం నిలబడలేదు.. ఏ కారణమైన కావచ్చు కానీ నోరు మెదపకపోవడం పై సర్వత్రా విమర్శలు గుప్పించిన పరిస్థితి. అంతే కాదు అది నుండి కూటమి నేతలే రోడ్ విస్తరణ పనులు చెయ్యనివ్వకుండా అధికారులపై ఓత్తిడి పెంచుకొచ్చారు. ఇదిలావుండగా కొంతమంది రాజకీయ నేతలు గిరిజనేతరులకు కొమ్ము కాస్తూ వచ్చారు. గిరిజనేతరుల స్వప్రయోజనం కోసం ఈ నేతలే సమీదులుగా తయారయ్యారు అనడంలో సందేహమే లేదు.

జిల్లా కేంద్రం ఏర్పడ్డప్పటి నుండి 22 మండలాల నుండి వివిధ సమస్యలపై జిల్లా అధికార యంత్రాంగనికి వినతులు ఇచ్చేందుకు సుదూర ప్రాంతాల నుండి వాహనాలతో రాక పోకలు చెయ్యడం తో జిల్లా కేంద్రంలో ట్రాపిక్ సమస్య అధికమై కనీసం అత్యవసర సేవలను కూడా దారివ్వని పరిస్థితి.. అంతేకాదు జిల్లా ఉన్నత స్థాయి అధికార్లు సైతం ట్రాఫిక్ లో ఇరుక్కుపోయిన సందర్భలు లేకపోలేదు... అయినా అధికార యంత్రాంగనికి చీమ కుట్టినట్లు కూడా లేదాంటే ఏమనుకోవాలో అర్ధం కాని పరిస్థితి. కాగా గత నెల క్రితం మళ్ళీ రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయాలని దుకాణ దారులు, ఇల్ల దారులకు నోటీసులు కూడా వారం రోజుల్లో కాలి చేయాలని జారీ చేశారు. కాగా ఇప్పటికే రెండు నెలలు గడిచిన మాట వరుసకు కూడా హడావిడి లేదు... అంటే నోటీసుల వరకే పరిమితా..? లేదా ఎన్ని అడ్డంకులు వచ్చినా ముందుకు సాగుతారో లేదో వేచిఉండాల్సి ఉంది మరి..

# ఆక్రమణల పాలవుతున్న అటవీ శాఖ భవన స్థలం..పట్టించుకోని అటవీశాఖ..మాయమైపోతున్న స్థలం



**అనకాపల్లి / చీడికాడ , మార్చి 26 (మనం న్యూస్ ) :** ఖాళీగా ఉన్న ప్రైవేట్ స్థలాల్ని సైతం ఆక్రమిస్తున్న ఈ రోజుల్లో పర్యవేక్షణ లేని ప్రభుత్వ స్థలాలను విడిచిపెడతారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అటవీ శాఖ భవనం శిబిలం కావడంతో ఆ స్థలాన్ని సైతం విడిచిపెట్టకుండా ఆక్రమించుకుంటున్న సంఘటనలు అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంటున్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ కేంద్రంలో అటవీ శాఖ సిబ్బంది ఉండేందుకు పూర్వం భవనం నిర్మించారు. కాలక్రమేనా సిబ్బంది లేకపోవడంతో భవనం కాస్త శిధిలం అయిపోయింది. నాటినుండి నేటి వరకు ఆ స్థలం వైపు కానీ కూలిపోయిన భవనం వైపు కానీ అటవీ శాఖ అధికారులు చూడకపోవడం పట్టించుకోకపోవడంతో గ్రామానికి చెందిన పలువురు చుట్టుపక్కల నివాసగృహాల వారు ఆ స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మాణాలు చేసుకుంటున్నారు. దీంతో భారీ భవనం ఉండే స్థలం కాస్త షెడ్డు వేసేందుకు కూడా వీలు లేకుండా పోయే పరిస్థితికి చేరింది. ఇంత జరుగుతున్నా సంబంధిత అటవీశాఖ వారి స్థలాలను పట్టించుకోకపోవడంలో ఆంతర్యం అంతుచిక్కడం లేదు. ఇదే కాకుండా కోనాం పంచాయతీ కేంద్రంలోనీ సర్వేనెంబర్ 151/7లో సుమారు 8 సెంట్లు స్థలం ప్రధాన రహదారి పక్కనే కలదు. ప్రస్తుత మార్కెట్ విలువను బట్టి సుమారు అరకోటి రూపాయలు విలువగల ఈ భూమిని కొంతమంది దర్జాగా ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఈ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని తమ ఇష్టానుసారం వాడుకుంటున్నారనీ పలువురు తెలిపారు. పూర్వం ఈ స్థలంలో అటవీ శాఖ అడ్డా ఆకుల నిల్వ చేయడం, వెదురు నరికించి తీసుకొచ్చి స్టాక్ పెట్టించడం, అటవీ శాఖ పట్టుకున్న కలప నిలువ ఉంచడం వంటి వాటికి ఉపయోగించేవారు. క్రమేపి చోడవరంలో డిపో ఏర్పాటు చేసిన అనంతరం ఈ స్థలాన్ని పట్టించుకోవడం మానేసారని పలువురు తెలిపారు. ప్రభుత్వ రికార్డుల్లో అటవీ శాఖ భూమిగా నమోదయి ఉన్నప్పటికీ అటవీ శాఖకు ఆ భూమి ఉన్నట్లు తెలియకపోవడంతో వారి పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. దీనితో గ్రామస్తులు ఆ స్థలాన్ని తమ ఇష్టా నుసారం ఉపయోగించుకోవడమే కాకుండా ఇటీవల ఆ స్థలంలో దుకాణాలను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేసి దుకాణాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల ఆ స్థలంలో లెవెల్ చేసి దుకాణాన్ని సైతం ఏర్పాటు చేశారు. అయినప్పటికీ సంబంధిత అటవీశాఖ సిబ్బంది గానీ అధికారులు కానీ పట్టించుకోకపోవడంలో ఆంతర్యం అంత చిక్కడం లేదు. అటవీ శాఖకు చెందిన స్థలాన్ని పరిరక్షించాల్సింది పోయి ఆక్రమణకు గురి అవుతున్న స్పందించకపోవడంలో పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఒకపక్క విలువైన స్థలం కబ్జాదారుల చేతుల్లో చేరుతుండగా గురువారం మనం దినపత్రికలో కథనం ప్రచురించినవిషయం తెలిసిందే,

ఇదే కాకుండా గ్రామంలో భవనం శిబిరం కావడం ఆ చుట్టుపక్కల నివాస గృహాలు కలిగిన వారు అటవీ శాఖ స్థలాన్ని తమ స్థలంలో కలుపుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం వెనక ఆంతర్యం అంత చిక్కడం లేదు. ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు స్థలాలు లేకుండా అనేక శాఖలు ఇబ్బందులు పడుతుంటే. అటవీ శాఖకు ఉన్న విలువైన స్థలం కబ్జాల బారిన పడుతుంటే సంబంధిత అటవీశాఖ అధికారులు మీన మీసాలు లెక్కించడంపై పలువురు పలు రకాలుగా విమర్శిస్తున్నారు. అడవుల నుండి విలువైన కలప తరలిపోతుంటే సమాచారం అందిస్తే సైతం స్పందించని సిబ్బంది ఇటువంటి స్థలాలను ఎక్కడ రక్షిస్తారని పలువురు ప్రశ్నిస్తున్న సంఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి సర్వే చేయించి అటవీశాఖ స్థలాన్ని కాపాడి స్వాధీనపరచుకోవాలని ఈ ప్రాంతీయులు పలువురు కోరుతున్నారు.

# ఆదివాసి గిరిజనులకు సాయిబాబా ట్రస్ట్ పైపులు ట్యాంకు..సహాయం



**రోల్గుంట, మార్చి 26 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ కొండ శిఖర కొందు నీళ్ల బంద గిరిజన గ్రామం లో 6 కుటుంబాల గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నారు. మంచినీళ్ల కోసం. రెండు కిలోమీటర్ల దూరం. కొండ దిగువ ఉ టకి వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మా గ్రామానికి మంచినీళ్లు ఇవ్వండి. మాకు అనారోగ్యం వస్తే నాలుగు కిలోమీటర్ల దూరం కట్టుకొని వెళ్లే పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మాకు మంచినీళ్లు కావాలని అనేకసార్లు గిరిజన సంఘం సహకారంతో ఆందోళన నిర్వహించాము. మండల స్థాయి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు. ఈ గ్రామం రెవిన్యూ రికార్డులో పేరు లేనందువల్ల. గ్రామానికి నీళ్లు ఇవ్వడం కుదరదు అని చెప్పారు.

ఈ విషయం స్థానిక పత్రికలు మరియు జాతీయ మీడియాలో కథనాలు రావడంతో. సత్య సాయి ట్రస్ట్ వారు మరియు గిరిజన సంఘం . గ్రామాన్ని స్వయాన పరిశీలన చేసి గ్రాఫ్టీ స్కీం కోసం ఊట ఎక్కడ డో రుగుతుంది తెలుసుకునా సాయిబాబా ట్రస్ట్ వారు. 1000 మీటరు పైపు ఇచ్చారు. 2000 లీటర్ల ట్యాంకు ఇచ్చారు. అలాగే మిగతా డబ్బులు గ్రామస్తులు చందాలు వేసుకొని పైపులు భూములో కప్పడానికి నెల రోజులు పాటు గ్రామస్తులు అందరూ శ్రమదానంతో నిర్మాణం చేశాము సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా మా ఆదివాసా గిరిజన బతుకులు మారలేదు గతంలో మా గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఎవరో కూడా పట్టించుకోలేదు రోడ్డు సౌకర్యం లేక సీతమ్మ 70 రేషన్ బియ్యానికి నడవలేక రేషన్ కార్డు డెడ్ అయిపోయిందని తెలిపారు ప్రభుత్వం ఇప్పటికైనా రోడ్డు సహకారం కల్పించాలని కోరారు

# డాక్టర్ వివేక్ కు ఘన సన్మానం



**ముంచంగి , మార్చి 26 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం లోని సి హెచ్ సి లో విధులు నిర్వహించి ఉన్నత చదువులకోసం వెళ్తున్న డాక్టర్ వివేక్ ని ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ ఘనంగా దుస్సాల్వతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఉద్యోగ జీవితంలో ఉన్నత చదువు బదిలీ సహజమని, ఉన్నత చదువు వెళ్తున్న డాక్టర్ వివేక్ ఆస్పత్రిలో ఎనలేని సేవలు చేశారని, ఆయన అందించిన సేవలు మరువలేనివని, ఉత్తేజం నిర్వహణలో ప్రత్యేకమైన సేవలు అందించి పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమం లో ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ సంధ్య, తో పాటు ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్, మాజీ అరకుపార్లమెంట్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, అరకుపార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కామేష్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాణాసింగి నిలకంఠం పాత్రో, మాజీ సర్పంచ్ వంతల రామస్వామి, సర్పంచ్ వి లక్ష్మణ్,సర్పంచ్ కోడా శివశంకరవరప్రసాద్,మండల సెక్రటరీ కిముడు ఉర్ద్దాబు, సంయుక్త కార్యదర్శి మండి ప్రభాకర్, కోశాధికారి వంతల జగదీష్, క్లస్టర్ ఇంచార్జ్ లు మజ్జి చిన్ని, బి రామారావు, సోషల్ మీడియా కన్వినర్ చెట్టి నవీన్ కుమార్, పాంగి హరీష్,పంచాయతీ అధ్యక్షులు మండి బీమ్మన,ఉప సర్పంచ్ మధు, వార్డుమెంబర్ బలరాం, నాయకులు గోపాల్ యూనిట్ ఇంచార్జి కొండసీమ సింహాచలం, బూత్ఇంచార్జ్ జగన్,వంతల నగేష్ పాల్గొన్నారు.

## ఫిజిక్స్ వాలా సమర్పణ వేద విద్యా సంస్థలు ఆధ్వర్యంలో ఐఐటి నీటు ఉచిత కోచింగ్




**మనం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలంలో శ్రీ విజ్ఞాన స్కూల్లో 7 8 9 తరగతుల విద్యార్థులకు ఐఐటి నీటు కోచింగ్ ఫిజిక్స్ వాలా సమర్పణ వేద విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తామని విద్యా సంస్థ తెలిపింది ఢిల్లీలో అత్యున్నత స్థానంలో ఉన్న ఫిజిక్స్ వాలా సమర్పణ ప్రస్తుతం ఐదు కోట్ల మంది విద్యార్థులు విద్యాసంస్థల ఆధ్వర్యంలో చదువుతున్నారు రోలుగుంట విజ్ఞాన స్కూల్లో ఈనెల 29 ఐఐటి నీట్ కోచింగ్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామని ఫౌండర్ ఐపీఎస్ అధికారులు సత్యనారాయణ ఓబిసి జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు వేద విద్యా డైరెక్టర్ సమీక్షలో పరీక్ష జరుగుతుందని అలాగే మధ్యాహ్నం రెండు గంటలు విద్యార్థులు హాజరు కావాలి అని పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచిత కోచింగ్ అందిస్తామని తెలిపారు మండలంలో అన్ని పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులకు సూచించారు మరిన్ని వివరాలకు చవాకుల భాస్కరరావును సంప్రదించాలని కోరారు 9640121024

## ఖేలో ఇండియా పోటీల్లో మహిళా డిగ్రీ విద్యార్థిని



**అరకులోయ , మార్చి 26 ( మనం న్యూస్ ) :** చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జగదల్పూర్ లో మార్చి 27 నుండి 3 ఏప్రిల్ 2026 వరకు జరగనున్న జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీలకు అథ్లెటిక్స్ విభాగంలో అరకులోయ మహిళా డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం బి.కాం విద్యార్థిని జ్యోతిక ఎంపిక కాబడి పోటీలకు హాజరవుతున్నారని ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మన అరకులోయకు మంచి పేరు ప్రఖ్యాత తెచ్చిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థినికి ప్రయాణ ఖర్చు ను ప్రిన్సిపాల్ తన స్వంత నిధులను పట్టాసి ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శశికుమార్ జ్యోతి అధ్యాపకులు సుభాన్ స్వర్ణలత అజయపాల్ తదితరులు విద్యార్థినికు ఆశీర్వదించారు.

## ఎయిర్ బీఎన్‌బీ ఆతిథ్యంలో విజయ్ దేవరకొండ రష్మిక మందన్న



**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** ప్రముఖ ఆన్లైన్ ట్రావెల్ బుకింగ్ సంస్థ ఎయిర్ బీఎన్‌బీ ఆధ్వర్యంలో ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కి వారి వివాహం తర్వాత ఎంపిక చేసుకున్న విహారయాత్రలో భాగంగా ఆతిథ్యం ఏర్పాటు చేసి నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. కో స్యామ్యూయ్ గెట్‌వే లోపల తన తాజా ప్రచారంలో ఎయిర్ బీఎన్‌బీ విజయ్ దేవరకొండ మరియు రష్మిక మందన్న కలిసి ప్రయాణించడానికి మరింత వ్యక్తిగత మార్గాన్ని అందజేస్తున్నారు. వారి వివాహం తర్వాత వారి మొదటి విహారయాత్ర గురించి ఒక సంగ్రహావలోకనం అందిస్తోందని, వేగాన్ని తగ్గించడం, కలిసి సమయాన్ని గడపడం మరియు వారికి సన్నిహిత వ్యక్తులతో జరుపు కోవడం ద్వారా నిర్వచించబ డిందన్నారు. కోహ్ స్యామ్యూయ్‌లో సెట్ చేయబడిన ఈ చిత్రం, ఈ జంట ఒక ప్రైవేట్ ఎయిర్ బీఎన్‌బీ విల్లాను ఎంచుకున్నప్పుడు, వారు వేగాన్ని తగ్గించడానికి మరియు సరళంగా ఉండటానికి అనుమతించే స్థలాన్ని రూపొందించింది అన్నారు. ప్రయాణం ఎప్పుడూ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో కొత్త జ్ఞాపకాలు మరియు ఎయిర్‌బిఎన్‌బిలో ఉండడం చాలా సులభం అని చెప్పారు. ఓషన్ ఫ్రంట్ విల్లా, దాని విస్తారమైన భాగస్వామ్య ప్రదేశాలు, ఇన్ఫినిటీ పూల్ మరియు, లైవ్ ఇన్ డిజైన్‌తో, అనుభవానికి కేంద్రంగా మారిందని, విలాసవంతమైన తప్పించుకునే అనుభూతితో ఇంటి సౌకర్యాన్ని కలిపిస్తుందన్నారు.

## ప్రతాప్ నాయుడికి అవంతి పరామర్శ..!! ధైర్యంగా ఉండాలని భరోసా

**ఆనందపురం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం జెడ్పీటీసీ, (సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు) కోరాడ వెంకట్రావు ద్వితీయ కుమారుడు ప్రతాప్ నాయుడు ఆరోగ్య పరిస్థితిపై మాజీ మంత్రి ముత్తంశెట్టి (అవంతి) శ్రీనివాసరావు ఆరా తీశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో అమెరికన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రతాప్ నాయుడిని గురువారం ఆయన పరామర్శించారు.వైద్యులను అడిగి చికిత్స వివరాలను తెలుసుకున్న అవంతి.ప్రతాప్ నాయుడికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జెడ్పీటీసీ కోరాడ



వెంకట్రావు తో కాసేపు మాట్లాడి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ,పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డిని, కలిసిన ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి




**పార్వతీపురం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొని గిరిజన ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, పోలీస్ శాఖ చేపడుతున్న ప్రజా సేవలు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, గిరిజన యువతలో అవగాహన పెంపొందించేందుకు, నేరాల నివారణకు తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలపై ముఖ్యంగా ప్రజలకు న్యాయం వేగంగా అందించే విధానాలపై ఎస్పీ గారు వివరించారు. అదేవిధంగా ఎస్టీలపై దాడులకు సంబంధించి కేసులు వివరాలు తెలియజేసి, ఎస్టీలపై జరిగే దాడుల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కి తెలిపారు.

## కొత్త రోడ్డు తో బెజ్జిపురం ప్రజల ఆనందం



**లావేరు మా , మార్చి 26 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రావడంతో బెజ్జిపురం రహదారి కొత్త రోడ్డు వేయడంతో బెజ్జిపురం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు సుమారుగా రెండు కిలోమీటర్ల దూరంలో ఈ రోడ్డు వేయడం జరిగింది దీనికనుగుణంగా సుమారు సుమారుగా 10 గ్రామాలు రాకపోకలకు మంచి కలిగిందని ఆ గ్రామస్తులు చెప్పారు ఎన్నో ఏళ్ల నుంచి రోడ్డు లేక రాకపోకలకు ఇబ్బంది కలిగేదని తెలిపారు ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో ప్రతి గ్రామాల్లో రోడ్ల పండగ జరుగుతుందని తెలిపారు గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఇంత అభివృద్ధి చూడలేదని ఆ గ్రామ ప్రజలు కొనియాడారు.

## నాడు ఉద్యోగులు ముంచంగిపుట్టు రావాలంటేనే భయపడేవారు: జల్లిపల్లి సుభద్ర




**ముంచంగి పుట్టు , మార్చి 26 ( మనం న్యూస్ ) :** ఒకప్పుడు ముంచంగిపుట్టులో పని చేసేందుకు ఉద్యోగులు ఎవరూ రావడానికి ఇష్టపడేవారు కాదని నేడు ఇక్కడికి రావడానికి ఎగబడుతున్నారని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద నూతన బస్సు షెల్టర్ ను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ రూ.6.50 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణం చేసేందుకు అనేక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఎంతో కాలంగా ప్రజలు ఇక్కడ బస్సు షెల్టర్ కావాలని కోరుకున్నా సరే నిర్మాణం చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ కల ఇప్పటివరకు నెరవేరలేదన్నారు. బస్సులు ఆపే స్థలంలో బస్సు షెల్టర్ లేక ఎన్నాళ్ళు ముంచంగిపుట్టు ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఇకనుంచి ఆ సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పద్మా రెడ్డి, మాజీ జేసీఎస్ కో ఆర్డినేటర్ సీసా పార్వతి, కిరసాని మిల్కీ,పంచాయతీ అధ్యక్షులు,అనుభంధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,అభిమానులు అందరు అధికారుల్లో ప్రజలు పాల్గొన్నారు.

# మాడుగుల మండలంలో కాసులు కురిపిస్తున్న ఇసుక వ్యాపారం






- కనిపించని దాడులు!?
- రెచ్చిపోతున్న ఇసుకాసురులు!?
- చోద్యం చూస్తున్న అధికారులు,!?
- మామూళ్ల మత్తులో క్షేత్రస్థాయి సిబ్బంది!??
- మాయమవుతున్న ఖనిజ సంపద!?



**అనకాపల్లి/మాడుగుల , మార్చి 26 ( మనం న్యూస్ ) :** నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా కోట్లాది రూపాయల విలువైన ఖనిజ సంపద తరలిపోతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలం నుండి అనధికారికంగా పదుల కొద్ది వాహనాల ద్వారా ఇసుక తరలిపోతున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం గమనార్హం. మాడుగుల మండలంలోని గోటివాడ సాగరం మధ్య నుండి ఇసుకను టిప్పర్లు ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు దర్జాగా తరలించకపోతున్నారు. నిత్యం తరలించకపోయి అక్రమార్కులు ఇసుకను వేళల్లో అమ్మి లక్షాధి రూపాయలు ఆర్జిస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం పై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతం నుండి భారీ టిప్పర్లు లారీలు ట్రాక్టర్లు ద్వారా పాడేరు విశాఖ అనకాపల్లి ప్రాంతాలకు దర్జాగా తరలించిపోయి విక్రయించి తమ గల్లా పెట్టులు నింపుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. అయితే ఎట్టకేలకు బుధవారం ఒక టిప్పర్ను రెవెన్యూ అధికారులు పట్టుకొని తహసిల్దార్ కార్యాలయం వరకు తీసుకువచ్చి నిలిపివేశారు. సరి కదా వాహనంపై చర్యలు తీసుకున్నారా లేదా అనే అంశాన్ని తెలుసుకునేందుకు డిప్యూటీ తహసిల్దార్ రాజాను ఫోన్లో సంప్రదించగా రోడ్డు కోసం అని కొంతసేపు, తరలించేందుకు కాగితాలు ఉన్నాయా లేదా అని తెలుసుకునేందుకు తీసుకువచ్చామని , విచారిస్తున్నామని ఏ విషయం చెబుతామని పొంతనలేని సమాధానాలు చెప్పి ఫోన్ కట్ చేశారు. మరలా ఫోన్ చేస్తే ఆయన స్పందించడం లేదు. ఇదేవిధంగా నిత్యం పదులకొద్దీ వాహనాల ద్వారా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి అక్రమార్కులు కోట్లాది రూపాయలు జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. క్షేత్రస్థాయిలో ఉండే రెవెన్యూ శాఖ తో పాటు ఇతర శాఖ అధికారులు అక్రమార్కుల నుండి నెల నెల మామూలు తీసుకుంటున్నారని, లారీకి ఒక రేటు టిప్పర్ కు ఒక రేటు టాక్టర్ కు ఒక రేటు చొప్పున మామూలుగా చెల్లిస్తున్నారని అందుకే తరలింపు ఆపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మహిళా హోంగార్డుల కోసం విశ్రాంత గది ప్రారంభించిన సీపీ సతీమణి సువశ్రీ బాగ్చి








**విశాఖపట్నం, మార్చి 26 ( మనం న్యూస్ ) :** విధినిర్మాణంలో మహిళ హోంగార్డులు అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారికి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో నగర సిపి శంఖబ్రత బాగ్చి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా వారికి విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని ఆ దిశలో చర్యలు చేపట్టారు.నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, నగరంలో మహిళా హోంగార్డుల కోసం ప్రత్యేకంగా ఒక వేచి ఉండే గది అందుబాటులోనికి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం సిపిసతీమణి సువశ్రీ బాగ్చి చేతుల మీదుగా మహిళా హోంగార్డుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంత గదిని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు మహిళా హోంగార్డులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపినవారికి జరిమాన



**గాజువాక , మార్చి 26 (మనం న్యూస్) :** గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం త్రాగి వాహనములను నడిపిన 10 మందిని III ఎస్ పి ఎల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ II , క్లాస్ కోర్ట్ ఇంచార్జ్ ఆరవ స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్ట్ న్యాయ మూర్తి ఎదుట హాజరు పరచగా 7 మందికి 10 వేల చొప్పున 70,000/- రూపా యల జరిమానా విధిం చారని. నాలుగు చక్రాల వాహనం నడిపిన మొయ్యా అబ్బులు (55), అల్లు శంకర రావు (42).అవగడ్డ వెంకట త్రినాథ రావు (50) లకు 10 వేల రూపాయల చొప్పున జరిమానా, 10 రోజులు సాధారణ జైలు ను విధించారని. వారిని విశాఖపట్నం సెంట్రల్ జైలు కు తరలించామని, గాజువాక ట్రాఫిక్ సిఐ షేక్ హుస్సేన్ తెలిపారు